నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

శనివారం 2 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 2, 2023
MAHABUBNAGAR NARAYANPET
పేజీలు : 8 PAGES


## ఆర్టీసీకి ఆదాయం

- ఉమ్మడి పాలమూరు జిల్లా రీజియన్‌కు కలెక్షన్ల వెల్లువ
- రూ.2.13 కోట్ల రాబడి
- రూ.32 లక్షలతో వనపర్తి డిపో అగ్రస్థానం

8

సెంటర్ స్ప్రెడ్‌లో..



## స్వామియే శరణం అయ్యప్ప

- అయ్యప్ప మాలధారణ.. ఆధ్యాత్మికం, ఆరోగ్యదాయకం
- ప్రారంభమైన అయ్యప్ప మండల దీక్షలు
- ప్రత్యేక పూజలతో సందడిగా మారనున్న మణికంఠుని కోవెళ్లు
- మార్మోగనున్న స్వామి నామస్మరణ

4

**కోర్కెలు** తీర్చే స్వామి మణికంఠుడు.. అయ్యప్ప అని భక్తితో తలిస్తే సమస్యల గండాలను దాటిస్తాడని భక్తుల నమ్మకం. 41 రోజుల పాటు అయ్యప్ప దీక్ష కఠోర నియమాలతో కూడుకున్నప్పటికీ, దాని వల్ల మానసిక ఆనందం, ఆత్మ పరిశీలన శక్తి, అపూర్వమైన ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని గురుస్వాములు చెబుతారు. ఫలితంగా ఉమ్మడి జిల్లాలో అయ్యప్ప మాలధారుల సంఖ్య ఏటేటా పెరుగుతున్నది. కార్తీక మాసంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంటున్నది. దీంతో స్వామి నామస్మరణ మార్మోగనున్నది.

– బాలానగర్, డిసెంబర్ 1



నాగర్‌కర్నూల్‌లోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన ఈవీఎంలు



స్ట్రాంగ్ రూంకు ఈవీఎంలను తరలిస్తున్న సిబ్బంది

# ఈవీఎంలలో నేతల రాత

- ఉమ్మడి జిల్లాలో టెన్షన్.. టెన్షన్
- రేపు అభ్యర్థుల భవితవ్యం వెల్లడి
- అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే..
- కౌంటింగ్‌పైనే అందరి దృష్టి
- బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చే అవకాశం
- ఓడిపోతానన్న భయంతో ఏడ్చేసిన ఓ కాంగ్రెస్ నేత
- ఓటేసిన 21.27 లక్షల మంది

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగియడంతో అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 21,27,056 మంది ఓటు హక్కు వినియోగించుకోగా.. గద్వాలలో అత్యధికంగా 82.42 శాతం, మహబూబ్‌నగర్‌లో అత్యల్పంగా 77.72 శాతం ఓటింగ్ నమోదైంది. ఆదివారం ఫలితాలు వెల్లడికానుండగా.. ఉత్కంఠ నెలకొన్నది. కౌంటింగ్ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. పోలింగ్ తమకే అనుకూలమని, మెజార్టీ స్థానాలు తమవేనన్న ధీమా అధికార పార్టీలో కనిపిస్తున్నది. పోలింగ్ సరళిని అంచనా వేసుకుంటూ నిత్యం గెలుపోటములను బేరీజు వేసుకుంటున్నారు. గెలుపుపై అభ్యర్థులు ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకే అత్యధిక స్థానాలు వచ్చే అవకాశం ఉన్నదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీంతో ఆయా పార్టీల్లో టెన్షన్.. టెన్షన్ నెలకొన్నది. ఇప్పటికే ఓ కాంగ్రెస్ నేత ఓటమి భయంతో ముందుగానే ఏడ్చేసిన సంఘటన చోటు చేసుకున్నది.

– మహబూబ్‌నగర్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## నూతన మద్యం పాలసీ అమలు

- ఒకటి నుంచే అందుబాటులోకి వచ్చిన కొత్త వైన్ షాపులు
- గద్వాల జిల్లాలో 36 మద్యం దుకాణాలు
- టెండర్ల ద్వారా రూ.21.58 కోట్లు
- గత పాలసీలో రూ.వెయ్యి కోట్లు..



వివరాలు 8లో..

## ఎగ్జిట్ పోల్స్ బూటకం

- హ్యాట్రిక్ సీఎం కేసీఆరే..
- కాంగ్రెస్ కుల, బీజేపీ మత రాజకీయాలు చేసింది
- సురభి నాటకాలాడే వారిని మించి కాంగ్రెసోళ్లు నటిస్తుండ్రు
- శ్రీకాంతాచారి చనిపోయినప్పుడు రేవంత్ ఎక్కడునారు..?
- 3న అసలైన సంబురాలు మేం చేసుకుంటాం
- మీడియాతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

8

ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పదిలంగా ఉందని ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఓ బూటకమని, మరోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెసోళ్లు కుల, బీజేపోళ్లు మత రాజకీయాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో, శ్రీకాంతాచారి చనిపోయినప్పుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు. నేడు ప్రజల్లోకి వచ్చి సురభి నాటకాలు వేసే వారిని మించి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. మీరు చేసుకునే సంబురాలు 3వ తేదీ ఉదయం 8 గంటల వరకు మాత్రమేనని, 9 గంటల తర్వాత బీఆర్ఎస్ సంబురాలు ప్రారంభం కావడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.

– మహబూబ్‌నగర్, డిసెంబర్ 1




మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్